ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ ప్రధాన రోడ్డు మరమ్మతు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ దగ్గరుండి పర్యవేక్షించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రధాన రహదారి మీదుగా వెళ్లే విగ్రహాలకు ఎలాంటి అవాంతరాలు కలుగకుండా ఉండాలని అధికారులతో మాట్లాడి ఏఈ సత్యలక్ష్మీతో కలిసి దగ్గరుండి పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, మంగేష్, సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, జగదీష్‌చారి, మహేష్, రాజేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ప్రధాని రహదారి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ

భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు



అధికారులతో సమీక్ష చేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సూచించారు. మంగళవారం ఆమె చర్లపల్లి చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చర్లపల్లి సమీప కాలనీలు ఇక్కడికే వచ్చే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో అధికారులు అన్ని రకాల వసతులను కల్పించేలా కార్యాచరణ చేసుకోవాలన్నారు. ఏఈ కీర్తి భాగ్యనగర ఉత్సవ సమితి ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

'దిశ' చూపితేనే ప్రయోజనం

- దిశ లేక కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జరగని సమీక్ష
- మూడు నెలలైనా ఏర్పాటు కాని కొత్త కమిటీ



సాక్షి, సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై పర్యవేక్షణతో పాటు వాటి అమలు, నిధుల వినియోగంపై సమీక్షించాల్సిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. ఈ కమిటీకి స్థానిక ఎంపీ అధ్యక్షత వహిస్తుండగా... కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా దిశ కమిటీ మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో విస్తరించి ఉంది. దీంతో ఈ కమిటీకి ఎంపీ ఈటల రాజేందర్ చైర్మన్, కలెక్టర్ గౌతమ్ మెంబర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

- ప్రతి మూడునెలలకోసారి జరగాల్సిన దిశ సమావేశాలను గతంలో మల్కాజిగిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన నేతలు రెండు, మూడు పర్యాయాలు మినహాయించి ఎక్కువగా నిర్వహించలేకపోయారని తెలుస్తోంది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బాధ్యతలు చేపట్టి 3 నెలలు గడవడంతో కొత్త కమిటీ సమావేశం ఎప్పుడనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ కమిటీలో స్థానిక ఎంపీ, కలెక్టర్‌తో పాటూ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పురపాలిక చైర్మన్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు (డీఆర్డీఓ)లతో పలువురు నామినేటెడ్ సభ్యులుంటారు. పాత కమిటీ రద్దు కావటంతో కొత్త కమిటీ ఏర్పాటుకు ఇప్పటికే కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే దిశ కొత్త కమిటీ ఏర్పాటు ప్రక్రియ పూర్తికానున్నట్లు సంబంధిత శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా, మండల పరిషత్‌ల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిపోవటంతో ప్రస్తుతం ఏర్పాటు కానున్న కొత్త కమిటీలో వాటి ప్రాతినిధ్యం ఉండదు.

త్వరలో కొత్త కమిటీ..

పాత కమిటీ రద్దు కావటంతో కొత్తగా దిశ కమిటీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలోనే త్వరలో కొత్త కమిటీ ఏర్పాటు కోసం సమావేశం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోనున్నారు.

చర్చ జరిగితేనే ప్రయోజనం..

ఎంపీ ల్యాడ్స్‌తో పాటు కేంద్రప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం ఫసల్ బీమా యోజన, ముద్రా రుణాలు, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాల అమలుపై నిర్మాణాత్మకచర్చ జరిగితేనే దిశ కమిటీ సమావేశాలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. గత పదేళ్లుగా నిర్మాణాత్మక చర్చ జరగకపోవడంతో అర్హులైన వారికి చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేకూరలేదు. ఈ ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు పరిహారం అందే వీలుంటోంది. దిశ సమావేశంలో ఇలాంటి సమస్యలను చర్చిస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉండనుంది.

18న ఎంబీబీఎస్ సర్వసభ్య సమావేశం

రామంతాపూర్: మహా భాగ్యనగర బ్రహ్మణ సేవా సమితి సర్వసభ్య సమావేశం ఈనెల 18న బుధవారం గోల్నాకలోని సాయిబాబా మందిరంలో నిర్వహించనున్నట్లు మంగళవారం సేవా సమితి కన్వీనర్ మహాదేవ భట్ల లక్ష్మణ్ ప్రసాద్ శర్మ, అధ్యక్షులు దోర్బాల కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఎంబీబీఎస్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం



అమరేందర్‌రావును సత్కరించిన లయన్స్ క్లబ్ గవర్నర్ క్రిష్ణప్రసాద్

కుషాయిగూడ: ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్. అమరేందర్‌రావును చర్లపల్లి ఇండస్ట్రీయల్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ ఐ.వీ. క్రిష్ణప్రసాద్ ఘనంగా సత్కరించారు. గతంలో మూడుసార్లు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆయన అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటుగా సామాజిక సేవలు అందించడం ప్రశంసనీయమని కొనియాడారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ సెక్రటరీ శేఖర్‌రెడ్డి, జోన్ చైర్మన్ ఎస్. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నిమజ్జనాలు



కాప్రా: గణేష్ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు పూజలందుకున్న గణపయ్య నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం సాయంత్రం వరకు కాప్రా చెరువులో 157 గణేష్ విగ్రహాలు (3 ఫీట్లకు మించిన) నిమజ్జనం చేసినట్లు ఇంజనీరింగ్ ఏఈ అభిషేక్ తెలిపారు. ఇళ్లల్లో పూజలందుకున్న చిన్న గణనాథులు మరో 3 నుంచి 4 వేల వరకు నిమజ్జనం చేసినట్లు చెప్పారు. కాప్రా చెరువు వద్ద గణనాథుల నిమజ్జనాలను చూసేందుకు పెద్దఎత్తున భక్తులు చేరుకుంటున్నారు. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టారు.

వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆమె చిత్రపటం, విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఆమె పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తుందని పలువురు నేతలు కొనియాడారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు



ఈసీఐఎల్ చౌరస్తాలో ఎమ్మెల్యే బండారి



కృపా కాంప్లెక్స్ వద్ద కార్పొరేటర్ శ్రవణ్



ఆనంద్‌బాగ్ చౌరస్తాలో..



గౌతంనగర్‌లో కార్పొరేటర్ సునీత



అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి

నాణ్యత పాటించకుంటే బిల్లులు ఇవ్వొద్దు



డీఈని ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించకుంటే కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వొద్దని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. ఆర్‌కెనగర్‌లో సుమారు రూ. 28 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల కొన్ని కాలనీల్లో రోడ్ల నిర్మాణంపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయని నిర్మాణ సమయంలో అధికారుల తనిఖీలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. నాణ్యతాలోపంతో నిర్మాణం జరిగితే అధికారితో పాటు కాంట్రాక్టర్ కూడా బాధ్యుడేనన్నారు. అనంతరం కాలనీలో శానిటేషన్ పనితీరు గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ చేసే వ్యక్తి సరిగ్గా రావడం లేదని, రోడ్లు కూడా సరిగ్గా ఊడ్వటం లేదని ఫిర్యాదు చేశారు. శానిటేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లుతానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, విఐ రమేష్, కాలనీవాసులు శివానంద్, జయంతి, సందీప్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

గౌతంనగర్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్‌లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. జలమండలి మేనేజర్ నవీన్, నాయకులు మేకల రాముయాదవ్, జ్యోతినగర్ కాలనీ అధ్యక్షులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతినగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత

వరద బాధితులకు అండగా మానవసేవే మాధవసేవ గ్రూపు



సరుకులతో బయలుదేరి వెళ్తున్న సభ్యులు

గౌతంనగర్: వరద బాధితుల అండగా మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు నిలుస్తున్నారు. వరద బాధితులకు అండగా గ్రూప్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా విరాళాలు సేకరించారు. మంగళవారం మేఘన నిర్మాణ సంస్థ అధినేత మల్లిఖార్జున్, పీఏ. శ్రీనివాసులు తమ వంతు సహాయంగా 75 కిలోల బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సేకరించిన విరాళాలు, ఇతర సరుకులతో గ్రూపు సభ్యులు ఖమ్మంలోని వరద ముంపు ప్రాంతానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు కుమ్మరి రాజు, మహ్మద్ రషీద్, జంగాల శ్రీరామ్, వెంకటరమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ పద్మజ , ఏసీపీ మహేష్



మేడ్చల్ పెద్ద చెరువు వద్ద కలెక్టర్ గౌతమ్

కీసర: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మల్కాజిగిరి డీసీపీ పద్మజ అన్నారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని నాసిమ్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, స్థానిక పోలీస్ అధికారులకు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణితాశ్రీకాంత్‌గౌడ్, ఏసీపీ మహేష్, సీఐ నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, నేతలు మోర నరహరిరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ చెరువుల వద్ద కలెక్టర్..

మేడ్చల్: జిల్లాలో వినాయక నిమజ్జనం కోసం చెరువుల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శామీర్‌పేట్ పెద్ద చెరువు, మేడ్చల్ పెద్ద చెరువు, సుతారిగూడ చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని వినాయక విగ్రహాలను ఒక చెరువులో నిమజ్జనం చేయకుండా సమీప చెరువుల్లో నిమజ్జనం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏసీపీలు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు నాగిరెడ్డి, స్వామి, మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహ్మారెడ్డి, ఇరిగేషన్ ఈఈ సునీత, ఎంపీడీఓలు మమతబాయి, వసంతలక్ష్మి, డీఈ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌కు వినతి



అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం దండుగుల వెంకటేష్

అల్వాల్: బీజేపీ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ మంగళవారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మచ్చబొల్లారంలోని తొల్ల కార్ఖానా స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలైన తహసీల్దార్, ఆర్డీవో, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఈ–సేవ వంటి ఏర్పాటు చేయాలని ఆయన వినతిపత్రం అందచేశారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కుషాయిగూడ: ఓ వృద్ధుడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. హెచ్‌బీకాలనీ, ఇందిరానగర్ ఫేస్–2లో నివసించే అడ్డూరి స్వామి (69) ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈనెల 5న మొదటి అంతస్తు నుంచి కిందికి దిగుతుండగా.. ప్రమాదవశాత్తు జారీ పడ్డాడు. తలకు తీవ్రగాయం కావడంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. కోమాలోకి వెళ్లడంతో ఈనెల 8న గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

జవహర్‌నగర్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జవహర్‌నగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మేనేజర్ నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవి, శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దండాలయ్యా...ఉండ్రాళ్లయ్యా

- మండపాల వద్ద నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

గణేష్ నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు కనులపండువగా జరిగాయి. మంగళవారం పలు కాలనీలు, వీధుల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానం చేశారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం



న్యూభవానీనగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్, సుభాష్‌రెడ్డి



బోడుప్పల్ శ్రీ గణేష్ అసోషియేషన్‌లో..



అల్వాల్ వినాయక మండపం వద్ద..



డైమండ్‌హిల్స్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కుషాయిగూడలో మందముల పరమేశ్వర్‌రెడ్డి



వేంకటేశ్వరనగర్‌లో మునుగంటి రాంప్రదీప్..



వినాయక్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



వేంకటేశ్వరనగర్‌లో గణపతిహోమం



మహంకాళి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...



అల్వాల్ లక్ష్మీ ఎన్‌క్లేవ్ వద్ద..



నాచారం ఈఎస్ఐ ఆస్పత్రిలో అన్నదానం..